నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 365 | సోమవారం, 01 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-




## లోయలో పడిన కారు..ఎనిమిది మంది మృతి



**హైదరాబాద్ :వాస్తవ తెలంగాణ** హిమాచల్ ప్రదేశ్‌లోని చంబా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పర్యాటకులతో వెళ్తున్న ఓ కారు 500 మీటర్ల లోతైన లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో కారులోని ఎనిమిది మంది ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు. శుక్రవారం అర్ధరాత్రి జరిగిన ఈ ప్రమాదం గురించిన సమాచారం శనివారం సాయంత్రం వరకు తెలియకపోవడం ఈ ఘటనలోని తీవ్రతను తెలియజేస్తోంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు గాలింపు చేపట్టి కారును గుర్తించారు.

## అది రైతుల మెడకు ఉరిపెట్టే డిస్కం : కేటీఆర్



**హైదరాబాద్ :వాస్తవ తెలంగాణ** రైతు డిస్కం పేరుతో సిఎం రేవంత్‌రెడ్డి కొత్త నాటకం ఆడుతున్నారని, అది రైతుల మెడకు ఉరిపెట్టే డిస్కం అని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆదివారం జరిగిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి గతంలో సాగుకు రోజుకు 3 గంటల విద్యుత్ చాలన్నారని, ఇప్పుడు మాటమార్చి రైతు డిస్కం ఏర్పాటు చేస్తామంటున్నారని అన్నారు. అది రైతు మెడకు ఉరి పెట్టే డిస్కం అని మండిపడ్డారు. కంటోన్మెంట్ ఉప ఎన్నిక సమయంలో స్థానికంగా ఆరు వేల ఇళ్లు కట్టిస్తామన్నారని, ఇప్పటివరకు ఆరు ఇళ్లు అయినా నిర్మించారా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి 420 హామీలను అమలు చేసి చూపించాలని అన్నారు. కేసీఆర్ అప్పులు చేసి సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేశారని, రూ.4 లక్షల కోట్ల అప్పులు చేసిన రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు.

## ఘోర రోడ్డు ప్రమాదం..ముగ్గురు మృతి




**హైదరాబాద్ : వాస్తవ తెలంగాణ** విశాఖ నగరంలోని గాజువాక సమీపంలో ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాజమండ్రి నుంచి పార్వతీపురం వెళ్తున్న బస్సు శ్రీనగర్ సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపడుతున్నారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉచిత విద్యుత్ ఎత్తేయం మోటార్లకు మీటర్లు పెట్టం

**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** ఉచిత విద్యుత్ ఎత్తేయం... మోటార్లకు మీటర్లు పెట్టబోమని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దీనికి భిన్నంగా తాము వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోమని తేల్చిచెప్పారు. ఒకవేళ మోటార్లకు మీటర్లు పెట్టకపోయినా, ఉచిత విద్యుత్ కొనసాగించినా వచ్చే ఎన్నికల్లో పోటీ నుంచి బీఆ ర్ఎస్ తప్పుకుంటుందా?అని ప్రశ్నించారు. శని వారం హైదరాబాద్‌లోని బోధి పెవిలి యన్‌లో మీడియాతో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. గతంలో రాష్ట్రంలోని ఉత్తర, దక్ష?ణ డిస్కంలు జాతీయ ర్యాంకుల్లో మూడు, ఆరు స్థానాల్లో ఉండేవని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక క్రమశిక్ష?ణ లోపించడంతో 52, 54 స్థానాలకు పడిపోయాయని ఉదహరించారు. రెండు డిస్కంలు రూ.69,741 కోట్ల నష్టాల్లో ఉన్నాయని చెప్పారు. 24 గంటల ఉచిత విద్యుత్ అమలు చేశాక ప్రభుత్వాలు డిస్కంలకు నిధులు ఇవ్వట్లేదన్నారు. అందుకే దేశంలోనే మొదటిసారిగా రైతు డిస్కంను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనివల్ల జవాబుదారీతనంతో 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందించడమే లక్ష్యమని ప్రకటించారు. క్రాస్ సబ్సిడీ ఇచ్చే 30 లక్ష?ల వ్యవసాయ పంపుసెట్లు, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మెట్రో వాటర్ వర్క్స్‌వాటిని ఈ డిస్కం పరిధిలోకి తెస్తామన్నారు. అయితే రాత్రిపూట వ్యవసాయం చేసేది తక్కువ అనీ, ఉదయం పూటే ఎక్కువ మంది రైతులు విద్యుత్‌ను వాడుకుంటారని చెప్పారు. ఉదయం వేళల్లో తక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేసేందుకు అందుబాటులో ఉంటుందని వివరించారు. 2017 జూన్ 30న కేంద్ర ప్రభుత్వంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను పెట్టేందుకు ఒప్పందం చేసుకుందని గుర్తుచేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం రైతుల వద్ద మార్కులను కొట్టేయాలనే ఉద్దేశ్యంతోనే కేసీఆర్ మోటార్లు...మీటర్లు అంశాన్ని తెరపైకి తెచ్చారని చెప్పారు. తాము ఇప్పుడు కొత్తగా కేంద్రంతో ఎలాంటి ఒప్పందాలు చేసుకోలేదని స్పష్టంచేశారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పేటెంట్ అని అన్నారు. రాజ్యాంగం, చట్టాలున్నా ఎస్సీ కమిషన్, ఎస్టీ కమిషన్, మహిళా కమిషన్ ఎలా ఉన్నాయో రైతుల కోసం కొత్త డిస్కం కూడా అలాగే ఉండబోతుందని వివరించారు. ఈఆర్సీ అనుమతి ఇవ్వగానే రైతు డిస్కం ఏర్పాటవుతుందని చెప్పారు.



చత్తీస్‌ఘడ్ నుంచి వెయ్యి మెగావాట్ల విద్యుత్ కొనుగోలు కోసం ఒప్పందం చేసుకుని రెండు వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోలు చేసినట్టు గత ప్రభుత్వం చెప్పిందనీ, ఇలాంటి అక్రమాలు, అడ్డగోలు నిర్ణయాలపై తాము సీబీఐ విచారణకు ఆదేశించామని తెలిపారు. దీనికోసం సీబీఐ డైరెక్టర్ అపాయింట్‌మెంట్ అడిగామనీ, ఆయన ఇవ్వట్లేదని చెప్పారు.

## త్వరలో పోలీసు శాఖలో సమూలమార్పులు

**వాస్తవ తెలంగాణ** రాష్ట్రంలో శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షించడంతో పాటు ప్రజలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖలో సమూల సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని రాష్ట్ర డీజీపీ సీవీ. ఆనంద్ అభిప్రాయపడ్డారు. శనివారం ఆయన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, డీఎస్పీలు, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, సమర్థవంతమైన పోలీసింగ్ ప్రమాణాల అవలంబన అనే అంశంపై ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ పనితీరుపై రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. మారుతున్న సామాజిక పరిస్థితులు, కొత్త సవాళ్లకు అనుగుణంగా పోలీస్ శాఖ ప్రస్తుత పనితీరులో మార్పు రావాలని ప్రభుత్వం ఆశిస్తోందని డీజీపీ పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన, పైఅధికారుల పట్ల గౌరవం లేకపోవడం, అవినీతి వంటి ప్రతికూల ధోరణులకు అడ్డుకట్ట వేయాలని స్పష్టం చేశారు. పోలీసు సేవలందింపులో గణనీయమైన మార్పు తీసుకురావా లన్నారు. ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ కఠిన క్రమశిక్షణ పాటించాలన్నారు. గడిచిన మూడు దశాబ్దాలుగా రాష్ట్ర పోలీస్ యంత్రాంగం ప్రధానంగా మావోయిజం, నక్సలిజం అణచివేతపైనే దృష్టి సారించిందని డీజీపీ గుర్తుచేశారు. గత 15 ఏండ్లుగా నక్సల్స్ ప్రభావం దాదాపుగా తగ్గిపోయినందున.. ప్రస్తుత పోలీసింగ్ అవసరాలకు అనుగుణంగా గ్రేహౌండ్స్, ఎస్ఐబీ వంటి ప్రత్యేక విభాగాల ప్రాధాన్యతను పునఃసమీక్షించి, వాటిని పునర్వ్యవస్థీకరించే సమయం వచ్చిందన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తుపదార్థాల (నార్కోటిక్స్) నిర్మూలనకు అధికారులు గట్టిగా కృషి చేయాలని, ఇటీవలి కాలంలో విపరీతంగా పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు చర్యలు తీవ్రతరం చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ట్రాఫిక్ నిర్వహణ, రహదారి భద్రతా ప్రమాణాలను క్రమబద్ధీకరించడానికి త్వరలోనే ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరోను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.



అలాగే ప్రజారోగ్య రక్షణ కోసం ఆహార కల్తీ నిరోధక విభాగాన్ని (ఫుడ్ అడల్టరేషన్ వింగ్), ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చూసేందుకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

## రెండో విడత ఇందిరమ్మకు సర్కారు సై

### అర్హులైన పేదలకు లక్షా 20 వేల ఇళ్లు మంజూరు

- నియోజకవర్గానికి 2వేల చొప్పన కేటాయింపు
- ఆదిమ గిరిజన తెగలకు అదనపు గృహాల కోటా
- రేపు కొమరం భీం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా శ్రీకారం
- సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి జూపల్లి

**వాస్తవ తెలంగాణ** తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సర్కారు మానస పుత్రికగా భావించే రెండో విడత "ఇందిరమ్మ" కు సర్వ సన్నద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా రెండో విడతగా లక్షా 25 వేల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే ఇందిరమ్మ గృహాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర క్యాబినెట్ లో రెండో విడత గృహాల రూపకల్పనకు, బడ్జెట్ కు ఆమోదం తెలిపింది. నియోజకవర్గానికి 2 వేల చొప్పున అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు కానున్నాయి. క్షేత్రస్థాయిలో అర్హులైన పేదల గుర్తింపు, సర్వే ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లాలో సోమవారం లాంఛనంగా రెండో విడత ఇందిరమ్మ గృహాలకు శ్రీకారం చుట్టనున్నారు. ఇందుకోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు గావించింది.



### నియోజవర్గానికి 2 వేల గృహాల మంజూరు

అసెంబ్లీ నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇందిరమ్మ గృహాలు మంజూరు కానున్నాయి. అదనపు కోట కింద ఆదిలా గిరిజన కుటుంబాలకు రద్దు చేకూర్చేలా ముఖ్యమంత్రి వరాలు ప్రకటించనున్నారు. ఇదే వేదికపై తుమ్మిడి ప్రతి ప్రాజెక్టు గురించి కూడా విధానపరమైన ప్రకటన చేసే అవకాశం ఉంది.

### వందే భారత్ ట్రైన్ లో కాగజ్‌నగర్‌కు మంత్రి జూపల్లి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పర్యటన నేపథ్యంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం సీఎం సభ ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు. ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు హైదరాబాద్ నుండి వందే భారత్ ట్రైన్ లో కాగజ్నగర్ చేరుకొని ఆసిఫాబాద్ జిల్లాలో రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. కాగజ్ నగర్‌కు చేరుకుని అనంతరం సభా ప్రాంగణం, పార్కింగ్, హెలిపాడ్, ఇతర ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# త్యాగాల పునాదులు మావి.. అబద్ధాల చరిత్ర మీది..

- నమ్మి ఓట్లు వేస్తే నట్టేట ముంచారు..
- ఆరు గ్యారెంటీ ల పేరుతో అరచేతిలో స్వర్గం చూపించారు..
- సిఎస్ఆర్ నిధులు స్థానికంగా ఖర్చు పెట్టకపోతే ప్రజా ఉద్యమం..
- రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో పటాన్చెరులో బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేస్తాము..
- రాబోయే బల్దియా ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలు..
- 9 డివిజన్లలో క్లీన్ స్వీప్ చేస్తాము..
- ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటున్నాం..
- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎగిరేది గులాబీ జెండానే..
- పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..
- కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ఫైర్..
- ప్రజా పాలన గాలికి పర్సంటేజిల పాలన చేతికి..
- డిజిటల్ సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలి..
- ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్..
- పటాన్చెరులో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గస్థాయి సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమం..
- గులాబీమయమైన జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్..









**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ అబద్ధాల పునాదులపై పాలన కొనసాగిస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి..సంక్షేమంలో దేశంలో అగ్రగామిగా తీర్చిదిద్దితే నేడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇండ్ల కూల్చివేతలు.. రైతుల రోదనలు.. నిరుద్యోగుల ఆక్రందనలు.. హామీల ఎగవేతలతో పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది డివిజన్లలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసి కేసిఆర్ కు గిఫ్ట్ గా అందిస్తామని ఆయన తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండగ వాతావరణం లో నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ పటాన్చెరు నియోజకవర్గస్థాయి సభ్యత్వ నమోదు అంశంపై బూత్ లెవెల్ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్, సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు పటాన్చెరు నియోజకవర్గంలో గులాబీ జెండాను ప్రజలు తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దశాబ్ద కాలం పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి.. సంక్షేమంలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ గర్వపడేలా పార్టీని పటిష్టం చేయడంతో పాటు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య కార్యకర్తలు సమన్వయకర్తలుగా పనిచేశారని తెలిపారు. ఎప్పుడు ఏ కష్టం వచ్చినా కార్యకర్తలకు అండగా నిలుస్తూ వారిని తమ కుటుంబ సభ్యులుగా చూసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. మూడుసార్లు పటాన్చెరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేయడంతో పాటు ప్రతి ఎన్నికల్లోను గులాబీ జెండా ను రెపరెపలాడించడామని అన్నారు. ప్రతి గెలుపులో కార్యకర్తల కష్టం మరువలేనిదని అన్నారు. వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ప్రతి ఐదు సంవత్సరాలు ఒకసారి నిర్వహించుకునే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండగ వాతావరణం లో ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. పార్టీ నిర్దేశించిన లక్ష్యానికి మించి సభ్యత్వ నమోదు చేయబోతున్నట్లు తెలిపారు. త్వరలో జరగనున్న బల్దియా ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలని సూచించారు. ఇటీవల జరిగిన ఐదు మున్సిపాలిటీలో క్లీన్ స్వీప్ చేసిన విధంగానే.. 9 డివిజన్లలోనూ బిఆర్ఎస్ అభ్యర్థులే ఘన విజయం సాధించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.ఇండ్ల కూల్చివేతలు.. రైతుల రోదనలు.. నిరుద్యోగుల ఆక్రందనలు..ఇదా మీ ఇందిరమ్మ పాలన.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పటాన్చెరు నియోజకవర్గంలోని నిరుపేదలకు కాలరాత్రులు ప్రారంభమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదోడి గుడిసెల పైకి బుల్డోజర్ ను పంపిస్తూ వారి జీవితాలను ఆగమాగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చి నేడు వాటిని అమలు చేయకుండా అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. కేవలం రెండు సంవత్సరాల పాలనలోనే ప్రజలు విసిగిపోయారని.. ఎన్నికలు ఎప్పుడు జరిగినా తిరిగి కెసిఆర్ నాయకత్వాన్ని బలపరిచేందుకు ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. ఇందిరమ్మ పాలన పేరుతో ప్రజలను అష్ట కష్టాలకు గురి చేస్తున్నారని దుయ్యబట్టారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ పరిశ్రమల ద్వారా అందిస్తున్న సి ఎస్ ఆర్ నిధులను స్థానిక అభివృద్ధి పనులకు కేటాయించాలని.. లేనిపక్షంలో వేలాది మందితో కలిసి జిల్లా కలెక్టరేట్ ను ముట్టడించడం జరుగుతుందని హెచ్చరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులోనూ స్థానికులకు 10 శాతం కోట ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గం అంటేనే బిఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని.. ఎమ్మెల్యే జిఎంఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని రికార్డు స్థాయిలో పటాన్చెరు నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ.. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

అతి త్వరలో మరోసారి డిజిటల్ సభ్యత్వ నమోదుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్త ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు. బూత్ స్థాయి నుండి సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, పటాన్చెరు నియోజకవర్గలోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ హెచ్ ఎస్ డిడక్షన్ సమంజసం కాదు టి యు టి ఎఫ్..

### పి యు టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి తుమ్మ లచ్చిరాం,పి. రఘునందన్ రెడ్డి..







**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** ఈ హెచ్ ఎస్ విధివిధానాలు ఖరారు కాకముందే ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతనాల నుండి మే నెలలో 1.5% చందా డిడక్షన్ చేయడం సమంజసం కాదని, ఇది ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేయడమేనని, ఈ చర్యను తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, (టి యు టి ఎఫ్) రాష్ట్ర శాఖ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి తుమ్మ లచ్చిరాం,పి.రఘునందన్ రెడ్డిలు తెలిపారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రత కోసం ప్రవేశపెడుతున్న ఈ స్కీము నమోదు ప్రక్రియ చేపట్టినప్పటి నుండి అశాస్త్రీయంగా కొనసాగుతుందని ఆరోపించారు. భార్యా భర్తలిద్దరూ ఉద్యోగులు అయితే, తల్లి లేదా తండ్రి పెన్షనర్ అయితే మినహాయింపు ఏ విధంగా చేపట్టాలో స్పష్టత కరువైందన్నారు .అసలు ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో ఏ విషయాలు చర్చించిందో బయటపెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకొని సమస్య పరిష్కారం కొరకు కృషి చేయాలని కోరారు. హడావిడిగా ఉద్యోగుల జీతాల నుండి కోత విధించడంతో పథకం అమలు పట్ల అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఆరోగ్య పథకం అమలుకు సంబంధించిన మార్గదర్శకాలను అధికారికంగా విడుదల చేసిన తర్వాత మాత్రమే చందా మినహాయింపు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## గోధుమకుంట కాలనీలను సందర్శించినా కాంగ్రెస్ నాయకులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, జీవన్ రెడ్డి పాల్గొన్నా మాజీ ఎంపీటీసి కిరణ్ జ్యోతి ప్రవీణ్





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం ఆదివారం నాగారం డివిజన్ పరిధి గోధుమ కుంట సాహితీ హరిహర కల్చరల్ అసోసియేషన్ కాలనీ లని నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు.ఈ సందర్భంగా కాలనీలో ఉన్న సమస్యల గురించి కాంగ్రెస్ నాయకులకు కాలనీవాసులు వివరించారు.ప్రతి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని కాలనీ వాసుల కు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, జీవన్ రెడ్డి బరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి , మాజీ ఎంపిటిసి కిరణ్ జ్యోతి ప్రవీణ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగేటి పర్వత రెడ్డి యువ నాయకులు కౌకుంట్ల జీవన్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు జీ రమేష్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ చేసిన వైస్ చైర్మన్ రేణుక చిరు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సదాశివపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రేణుక చిరు 3వ వార్డులో ఇందిరా శక్తి చీరల పంపిణీ చేయడం జరిగింది. ఇందిరా చీరను కట్టుకున్న వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు.ఈ సందర్భంగా రేణుక చిరు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, డ్వాక్రా మహిళల కోసమై రుణాలను పెంచడం జరిగిందన్నారు. ఇందిరా చీరలు చాలా చక్కగా ఉన్నాయని తాను కూడా కట్టుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, ఆర్పీలు, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆలయ కమిటీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**రామచంద్రపురం వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నూతన ఆలయ కమిటీ భవనాన్ని ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధి, భక్తులకు వసతుల కల్పనలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఆ మల్లికార్జున స్వామి ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్న. భక్తుల సౌకర్యార్థం నిర్మించిన ఈ భవనం ఆలయ కమిటీ సేవా కార్యక్రమాలకు మరింత దోహదపడాలని ఆశిస్తున్నాను. ఈ కార్యక్రమంలో బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి , భవన నిర్మాణ దాత చిన్నమైల్ శంకర్ రెడ్డి , కురుమ సంఘం అధ్యక్షులు నర్సింలు , ఆలయ కమిటీ అధ్యక్షులు యాదగిరిమరియు ఇతర ముఖ్య నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## నేమురీ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ సన్నాహక సమావేశం లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి..

### పాల్గొన్నా సీనియర్ నాయకులు శివ గౌడ్..

**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం చర్లపల్లి డివిజన్





బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నేమూరీ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో సిరీ ఫంక్షన్ హాల్ చక్రి పురంలో నిర్వహించిన (ఎస్ ఐ ఆర్)అలాగే బీఆర్ఎస్ పార్టీ మెంబర్షిప్ బూత్ లెవల్ సన్నాహక సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణను మరింత పెంచేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నాగర్ కార్పొరేషన్ పరిధిలో రాగిడి లక్ష్మారెడ్డి అధ్వర్యం లో బిఆర్ఎస్ పార్టీ ( ఎస్ఐఆర్) కార్యక్రమం

### పాల్గొన్నా సీనియర్ నాయకులు చామకూర మహేందర్ రెడ్డి..



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా మేడ్చల్ నియోజకవర్గం కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావే శానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి లిబి అర్ ఎస్ పార్టీ నాయకుడు చామాకురా మహేందర్ రెడ్డి హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావే శంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయడం, అలాగే( ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సమిష్టిగా ముందుకు సాగాలని రాగిడి లక్ష్మారెడ్డి నాయకులు పిలుపునిచ్చారు. సభ్యత్వ రుసుములు: సాధారణ సభ్యత్వం -- రూ.10/- క్రియాశీలక సభ్యత్వం -- రూ.50/- ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తల ందరికీ ధన్యవాదాలు. రాబోయే రోజుల్లో బి ఆర్ ఎస్ పార్టీని మరింత బలపర్చేందుకు కార్యకర్తల ందరూ ఐక్యంగా పనిచేయాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్/ డివిజన్/వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, యువజన విభాగం నాయకులు - సభ్యులు, పార్టీ వివిధ అను బంధ సంఘాల నాయకులు - సభ్యులు, కార్య



కర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరి ధాన్యం ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**చెన్నూర్, మే 31. (వాస్తవ తెలంగాణ న్యూస్)** : రైతు సంక్షేమంలో ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని చెన్నూర్ మండలం ఒతుకులపల్లి, ఆస్నాద్, సోమనపల్లి లలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, చెన్నూర్ మండల కేంద్రంలోని గోదామును మండల తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన



ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని తెలిపారు. ధాన్యం నిల్వ, తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశిత సమయానికి అనుగుణంగా ధాన్యం ప్రక్రియను వేగవంతం చేయాలని, లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ కాలనీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం పాల్గొన్నా పలు పార్టీ ప్రజా ప్రతినిధులు..



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ లో సత్యనారాయణ కాలనీ యునైటెడ్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్ (రి.నెం. 378/2026) నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. రోడ్ నెం.5, సాయిబాబా గుడి పక్కన ఖాళీ స్థలంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ యం.వి. రమణ నూతన అధ్యక్షులు జి. రఘు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి శ్రీ ఎం. భద్రు నాయక్ మరియు 29 మంది కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు కౌకుట్ల జీవన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, పంగ హారి బాబు, మాజీ వార్డు సభ్యులు చిన్నం రాజు సాయినాథ్ గౌడ్,చిన్నం రాజు సతీష్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గణపురం కొండల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీ ప్రవీణ్, టీజేఎస్ పార్టీ అధ్యక్షులు జప్త. శ్రీనివాస్ రెడ్డి, పంగ సంతోష్, కాలనీ సలహాదారులు కె. వెంకటరత్నం, బి. అంజిరెడ్డి, శంకరప్ప, టీడీపీ నాయకులు శ్రీ ఉమా శంకర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన అధ్యక్షులు శ్రీ రఘు ప్రసాద్ మాట్లాడుతూ, కాలనీలోని మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, భద్రత అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఈటెల రాజేందర్ పై దుష్ప్రచారం చేస్తున్న దుర్బుద్ధి పరులకు నాగారం బీజేపీ అధ్యక్షులు తీవ్ర హెచ్చరిక...

## సూర్యుడు పై ఉమ్మితే ఆది వాడి పైనే పడుతుంది.. నాగారం బీజేపీ కమిటీ.





భారతీయ జనతా పార్టీ
తెలంగాణ

Dr. Shyamprasad Mukherjee Bhavan, Opp. Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.
కార్యాలయం: 040-24653535, 24653311, ఫ్యాక్స్: 040-24653929, ఇమెయిల్: bjptsonline@gmail.com
మే 31, 2026

డైరెక్టర్ జనరల్ గారికి, తెలంగాణ
రాష్ట్రం,
హైదరాబాద్.

సర్,

విషయం: మల్కాజిగిరి పార్లమెంట్, బీజేపీ ఎం.పి. అయిన శ్రీ ఈటల రాజేందర్ గారికి మరియు తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా, పరువు నష్టం కలిగించే కంటెంట్‌తో ఫ్లెక్సీలు మరియు పోస్టర్లను సృష్టించి, ప్రదర్శిస్తున్న వారిపై చర్య తీసుకోవాలని అభ్యర్థన - గురించి.

ఈ రోజు, అనగా 31 మే 2026న, మా పార్టీ కార్యకర్తలు గమనించిన విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నదేమనగా, మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజకవర్గం నుండి మా పార్టీ పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ గారి ప్రతిష్ఠకు, హోదాకు భంగం కలిగించే విధంగా, స్వార్థ ప్రయోజనాలు గల కొందరు వ్యక్తులు కూకట్‌పల్లి మరియు కేపీహెచ్‌బీ వద్ద కొన్ని కీలక ప్రదేశాలలో కొన్ని ఫ్లెక్సీలు మరియు పోస్టర్లను ప్రదర్శించారు. హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ మరియు కూకట్‌పల్లి పరిసరాల్లో, కీలక ప్రదేశాలలో ఈ పోస్టర్లు కనిపిస్తున్నాయి. వీటిలోని విషయం కేవలం ఎంపీ శ్రీ ఈటల రాజేందర్ గారి ప్రతిష్ఠను దెబ్బతీయడమే కాకుండా, మా పార్టీ అయిన భారతీయ జనతా పార్టీ, తెలంగాణ ప్రతిష్ఠను కూడా దెబ్బతీసే ఉద్దేశ్యంతో ఉంది. వారి ఉద్దేశ్యం చాలా స్పష్టంగా ఉంది: పార్టీ పట్ల అసంతృప్తితో, మన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలలో ఒక అభిప్రాయాన్ని కలిగించి, తద్వారా రాష్ట్రంలో మన పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీయడమే దీని లక్ష్యం.

అందువల్ల, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా నివారించడానికి, దీని వెనుక ఉన్న సూత్రధారులను కనుగొనేందుకు ఈ విషయంపై విచారణకు ఆదేశించాలని, అలాగే చట్ట ప్రకారం వారిని శిక్షించేందుకు సంబంధిత సెక్షన్ల కింద వారిపై కేసులు నమోదు చేయాలని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము.

కూకట్‌పల్లి మరియు కేపీహెచ్‌బీ వద్ద కనిపించిన ఫ్లెక్సీలు మరియు పోస్టర్లకు సంబంధించిన ఫొటోలు మరియు వీడియోలు మీ తక్షణ పరిశీలన కోసం ఈ లేఖకు జతచేయబడ్డాయి.

మీకు ధన్యవాదములు,

మీ భవదీయులు,

(డా. ఎన్. గౌతమ్ రావు)
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
(ఎం) 9440418374

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొండా బోయిన నాగరాజు యాదవ్ ఈటెల రాజేందర్ పై దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రజల కోసం నిత్యం పోరాడే నాయకులను చూసి కొందరికి అసూయ కలగడం కొత్త విషయం కాదు. కానీ ఒక ప్రజానాయకుడిని లక్ష్యంగా చేసుకుని అర్ధరాత్రిళ్లు బ్యానర్లు కట్టి, తప్పుడు ప్రచారాలు చేస్తూ, కించపరిచే ప్రయత్నం చేయడం మాత్రం అత్యంత హీనమైన, దుర్మార్గమైన చర్య.ఈటెల రాజేందర్ ఒక వ్యక్తి కాదు... ఒక నమ్మకం!ఒక నాయకుడు కాదు... వేలాది కుటుంబాలకు భరోసా!

తెలంగాణ ఉద్యమంలో చెమటోడ్చిన వారిలో ఈటెల రాజేందర్ పాత్రను ఎవరూ తుడిచివేయలేరు. ఉద్యమం మొదలైన రోజుల నుంచి ప్రజల కోసం వీధుల్లో నడిచిన వ్యక్తి. అనేకసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, రెండుసార్లు మంత్రిగా పనిచేసి, అధికారంలో ఉన్నా -- లేకున్నా ప్రజల మధ్యే జీవించిన నాయకుడు.ఈరోజు తెలంగాణలో ఎవరైనా ఒక ఫోన్ చేస్తే స్పందించే నాయకుడు ఎవరు?అర్ధరాత్రి కష్టంలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచే నాయకుడు ఎవరు? ఇంటికి వచ్చినవారిని భోజనం పెట్టి పంపించే మానవత్వం ఉన్న నాయకుడు ఎవరు?ఒక్కసారి మనస్ఫూర్తిగా ఆలోచించండి --- ఆ పేరు ఈటెల రాజేందర్ దే!హుజురాబాద్‌లో ప్రజలు గెలిపించారు. మల్కాజిగిరిలో లక్షల మెజారిటీతో గెలిపించారు. అది డబ్బుతోనా? ప్రచారంతోనా? కాదు! అది ప్రజల ప్రేమ... విశ్వాసం... నమ్మకం! ఈరోజు కొందరు రాజకీయ అసూయతో, వ్యక్తిగత ద్వేషంతో, ఎవరో ఒకరిని సంతోషపెట్టేందుకు ఈటెల రాజేందర్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఒక విషయం గుర్తుంచుకోండి --- "సూర్యుడిపై ఉమ్మేస్తే అది తిరిగి మన ముఖంపైనే పడుతుంది." ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన నాయకుడిని బ్యానర్లతో చిన్నచూపు చూడలేరు. అసత్య ప్రచారాలతో ప్రజల గుండెల్లో ఉన్న గౌరవాన్ని తీసేయలేరు.ఈటెల రాజేందర్ కేవలం ఒక బీసీ నాయకుడు కాదు... కులాలు, మతాలు, వర్గాలకు అతీతంగా అందరికీ దగ్గరైన ప్రజానాయకుడు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ప్రజల్లో అంగీకారం ఉన్న నాయకులను కలుపుకొని వెళ్లాలి. ఈటెల రాజేందర్ లాంటి గ్రాస్‌రూట్ లీడర్‌షిప్‌ను గౌరవించాలి. పార్టీని బలపరిచే నాయకులను బలహీనపరచడం కాదు --- భుజానికెత్తుకొని ముందుకు నడిపించాలి. సూటిగా ఒక మాట చెబుతున్నాను --- పార్టీ బలపడాలంటే నాయకులను కించపరిచే రాజకీయాలు కాదు, కలుపుకునే రాజకీయాలు కావాలి! 2023 ఎన్నికల్లో జరిగిన పరిణామాల నుంచి కూడా మనం పాఠాలు నేర్చుకోవాలి. తెలంగాణలో బీజేపీకి బలమైన భవిష్యత్తు కావాలంటే ప్రజల్లో ప్రభావం ఉన్న, అన్ని వర్గాల వారిని కలుపుకునే నాయకత్వానికి తగిన గౌరవం ఇవ్వాలి.

**మా డిమాండ్ ఏమిటి?**

ఈ దుష్ప్రచారం వెనుక ఎవరు ఉన్నారో వెంటనే గుర్తించాలి.

సీసీటీవీ ఫుటేజ్ ద్వారా విచారణ జరగాలి.

పార్టీని బలహీనపరిచే కుట్రదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

ఈటెల రాజేందర్ కి పార్టీ బహిరంగంగా అండగా నిలవాలి.

గుర్తుంచుకోండి...

"నాయకుడిని కాపాడితే పార్టీ బలపడుతుంది...
పార్టీ బలపడితే తెలంగాణలో కమలం వికసిస్తుంది!"

మన నాయకుడిని మనమే కాపాడుకుందాం.

అసత్య ప్రచారాలను తిప్పికొడదాం.

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడానికి ఐక్యంగా పనిచేద్దాం.

ఈటెల రాజేందర్ కి మా సంపూర్ణ మద్దతు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలు మద్దతు సంపూర్ణంగా ఉంటుంది అని నాగారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొండా బోయిన నాగరాజు యాదవ్ తెలిపారు.

# ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**రామ్ నగర్, 22 వ వార్డులో గ్రామైక్య సంఘ మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి పట్టణం లోని 22 వ వార్డ్ రామ్ నగర్ లో గ్రామైక్య మహిళా సంఘ సభ్యులకు నిర్మలా జగ్గారెడ్డి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. రామ్ నగర్, రామ్ మంధిర్ లోని ఆమె స్వగృహం లో , స్థానిక కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యం లో ఈ చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతిగా ఉందని, ఏ ప్రభుత్వ కార్యక్రమం మొదలుపెట్టినా మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మహిళలకు నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తుందని, గత ప్రభుత్వం లో పంపిణీ చేసిన చీరలను పొలాల వద్ద బెదురు కోసం వాడిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అశోక్ రెడ్డి, వార్డు పెద్దలు కల్పన తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని చేరుకోవడమే లక్ష్యం

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మాజీ మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమం ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ హాజరై, సభ్యత్వ నమోదు కార్యక్రమంపై నాయకణులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలోని 422 బూత్ల పరిధిలో 1.26 లక్షల ఓటర్లను చేరుకోవడమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు చేపడుతున్నామని ఆదర్శ్ రెడ్డి తెలిపారు. సభ్యత్వ నమోదుతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు.




# మహిళలకు కుట్టు మిషన్లు అందజేసిన పిఎసి చైర్మన్ అరకెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** చందానగర్ డివిజన్ కి చెందిన సీనియర్ నాయకులు మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ నివాసంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ , నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముగ్గురు మహిళ సోదరిమనులకు కుట్టుమిషన్లను అందచేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ౹ాజ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సీనియర్ నాయకులు ప్రీతమ్ గారి ఆధ్వర్యంలో పేద మహిళ సోదరిమణులకు కుట్టుమిషన్లను అందచేయడం అభినదించదగ్గ విషయం అని, పేద వారికి అండగా నిలబడటం గొప్ప విషయం అని పిఎసి చైర్మన్ గాంధీ కొనియాడారు. కుట్టుమిషన్లను సద్వినియోగం చేసుకోవాలని పేద మహిళ ల కుటుంబాల పోషణ కు ఎంతగానో ఉపయోగపడుతాయి అని, కొండంత అండగా ఉంటుంది అని , మహిళలు ఆర్థికంగా ఎదగడానికి వాళ్ల కుటుంబాలకు ఆసరాగా నిలబడడానికి వాళ్ల కాళ్లపై నిలబడడానికి ఆర్థిక స్వావలంభన కొరకై కుట్టు మిషన్లు ఎంతగానో తోడ్పడతాయి అని, మహిళల జీవితాలలో వెలుగులు నింపుతాం అని , మహిళ సాధికారికథకు కృషి చేస్తానని, మహిళ సోదరీమణులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు మిరియాల రాఘవ రావు, మిరియాల ప్రీతమ్, నాయి నేనీ చంద్రకాంత్ రావు,రజిని, కుమారి తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794